# ది వెయిట్!

— డి.రామచంద్రరాజు

**"చూపుల కన్నా ఎదురు చూపులే తియ్యనా!" కవుల మాటల కేంగాని కాళ్ళు మాత్రం జివ్వున పీకుతున్నాయి. ఎక్కడన్నా కాసేపు కూలబడితే బావుండు. ఎక్కడా కూర్చొనేందుకు చోటే లేదు. అదీ మంచిదే. నిలబడడంలో ఓ హుందాతనముంది.**

"నీ కోసం ఎదురు చూసి, చూసి కళ్ళు కాయలు కాశాయంటే నమ్ము!" అని శశితో అంటే బాధ నటించి, "ఆ కాయలను నా పెదవులతో చిదమనీ" అని బలవంత పెడతాడేమో చూద్దాం. దారినపోయే ప్రతి వాడిని గమనించి 'శశికాదే!' అనుకొని నిరుత్సాహంగా ఇంకొకడి మీదికి దృష్టిని మరల్చాలంటే, కళ్ళల్లో సూదులు పొడిచినట్లుంది. అయినా శశి వస్తాడనే తలంపు ముందు ఈ బాధ లెక్కించదగింది కాదు.

'నేడే చూడండి. నీడలేని ఆడది!' పాత సినిమా మళ్ళీ వచ్చినట్లుంది. మగాడు లేకపోతే ఆడదానికి నీడ లేనట్లేనా? మరి ఆడదిలేకపోతే మగాడు? పిచ్చెక్కిపోతాడు. ఎంత పిచ్చిలేనిది అనార్కలీ కోసం సలీం సింహాసనాన్నే కాలదన్నితాడు. తండ్రి అక్బర్ చక్రవర్తి ఆజ్ఞనే ధిక్కరిస్తాడు?

"లవ్ ఈజ్ బ్లైండ్!" నిజంగా ప్రేమ గుడ్డిదేనా? ప్రేమ గుడ్డిదైతే మరి అందమైన వాళ్ళనే అందరూ ఎందుకు ప్రేమిస్తారు? శశి అనాకారి అయివుండే నేనింతగా ప్రేమించేదాన్నేనా? అసలు అందమంటే అర్థమేమిటి?

"అనార్కలీలో ఏం జూసి ప్రేమిస్తున్నావు?" అక్బర్.

"నా కళ్ళతో చూడునాన్నా!" అంటాడు సలీం. నిజమే చూసే కళ్ళను బట్టి అందముంటుంది. టూరిస్ట్‌గా వచ్చిన ఓ జపాన్ యువతి ఓ కుష్టు రోగిని ఇండియాలో ప్రేమించి పెళ్ళాడిందట.

అబ్బా, ఈ రణగొణ ధ్వనులు, జన ఘోష, హారన్ల మోత, ఓహ్! సిటీల్లో బ్రతికే వాళ్ళకు ముసలి తనానికంటే ముందే చెవుడొస్తుంది.



శశి యింకా రాడే? ఈ రోజు ఆదివారమే గదా! నేనేం పొరబడలేదే? ఐదు గంటల కల్లా 'ఠంచన్'గా వస్తాను, బయట రోడ్డు మీదే వెయిట్ చెయ్యమన్నాడు. అపుడే అర్థ గంట అయిపోయింది. ఎక్కడన్నా ట్రాఫిక్ జామ్లో ఇరుక్కున్నాడేమో! వస్తాడు. తప్పకుండా వస్తాడు. శశి మాటల్లో - తన జీవిత సర్వస్వం- ఎదురు చూస్తూ వుందంటే, రాక ఎక్కడికిపోతాడు?



ముదటిసారి నన్ను చూసి దిమ్మ తిరిగి పోయాడట. ఇంత అందమైన అమ్మాయి, దివిలోనో, కవుల కల్ప నల్లోనో తప్ప, భూమిలో వుండడం సాధ్యమేనా! అని అబ్బురపడ్డాడట. మణి మాణిక్య వజ్ర వైఢూర్యాలవ సరం లేదు. కారూ, బంగ్లా, బేంక్ బాలన్స్ అసలే వద్దు. వెన్నెల, వెన్న, తేనె; మధువు,. మల్లెలు రంగరించి శిల్పీకరించిన అపురూప లావణ్యాన్ని కోదు కాదు, ప్రపంచంలోని అంద గత్తెల సౌందర్యాన్నంతా తనలోనే దాచుకొని, నాకోసమే అన్నట్లు తిరు గాడతూ వున్న అర సాధిదేవతను నాకు భార్యగా ప్రసాదించుస్వామీ!" అని బిర్లా మందిర్‌లో మొక్కుకు న్నాడంట. శశిమాటలు నమ్మబుద్ధి కాలేదు. కానీ తన మాటల చాతు ర్యంతో నన్ను నమ్మించాడు. తనను గాఢంగా ప్రేమించేట్లు చేశాడు.

"మా యింట్లో అడుగడుగునా, అఖరికి బాత్‌రూమ్‌లో గూడా నీ ఫోటో అతికించుకొని, నిరంతరం నీవు నా ప్రక్కన, కాదు, నేనే.నీ వెంట తిరుగుతున్నట్లే, నీతో మాట్లాడుతు న్నట్లే నీ వూహల్లోనే బ్రతుకు వెళ్ళదీ స్తున్నాను. నన్ను దీవించి, కరుణించి, నా జీవితాన్ని సార్థకం చెయ్యి" తమ కంతో శశి అంటూ వుంటే నాకోసం ఎక్కడ పిచ్చివాడైపోతాడోనని కొన్ని సార్లు భయమేస్తుంది. చూద్దాం! ఈ రోజెటూ వాళ్ళింటికి తీసుకుపోయి, వాళ్ళ అమ్మ, నాన్నలకు పరిచయం చేసి పెళ్ళి విషయం సెటిల్ చేసేస్తా నన్నాడు గదా!

ఆ స్కూటర్లో చూడు, మొగుడి చెవుల్లో గుసగుసలాడుతూ అంత దగ్గరగా హత్తుకొని.... ఇంతకూ మొగుడూ పెళ్ళాలేనా? అయితే ఇంట్లో మాట్లాడుకునే వసతి లేదేమో! అమ్మాయి వెచ్చని పరువం అబ్బాయి యవ్వన పొందుకి తగిలి, వళ్ళు వేడెక్కి కాసేపు మైమరిస్తే.... మాట్లాడుకునేందుకు బోలెంత తీరిక హాస్పిటల్లో... బ్రతికుంటే.

వీవుకేమిటో చురకత్తులు. ఓహో నీవా మహాను బావా? నల్లటి కళ్ళద్దా ల్లోంచి అమ్మాయిలను చూపులతోనే కౌగలించుకుంటున్నావా? ఆ వెకిలి నవ్వు, జిడ్డోడే మొహం. నీ అందం చూసి అమ్మాయిలంతా వెంటపడతా రనుకుంటున్నావా? అయినా నీకు సకాలంలో పెళ్ళై వుంటే, ఈ పాటికి నా వయసు కూతురు వుండి వుండాలే! కోరికలు తీరని వాళ్ళేనా ఈ మాదిరి రోడ్ల వెంట చొంగకార్చేది!

సెక్స్! నీ వయసెంత? వయసుకు సెక్స్‌కు సంబంధం లేదంటాడు సైకా లజిస్ట్. ఏమో ఎవరు చెప్పొచ్చారు. వారి వారి మనసంత వుండొచ్చు.

అయినా మగాళ్ళకిదేం రోగమో– అక్కడక్కడా ఆడవాళ్ళమ్మాడా– అమ్మాయిలు ఒంటరిగా కనబడితే నమిలిమింగేట్లు చూస్తారు. శశి



### భయం

కాజోల్ కాస్త తేడా వచ్చినా జనాన్ని అదరగొట్టేస్తుందని పేరు. కానీ ఈమె కూడా భయపడే జీవులున్నాయి. అవే- బొద్దింకలు. కాశ్మీరులో ఒక ట్రైన్‌లో షూటింగ్ జరుగుతుంటే కంపార్ట్‌మెంట్‌లో ఒక షాట్ తీస్తుండగా కాజోల్‌కు ఒక బొద్దింక కనబడింది. ఆమె కెవ్వున కేకలు వేసి షూటింగ్ ఆపించేసింది.

అలాంటివాడు కాదనిపిస్తుంది. ఏమో, నేను ప్రక్కనుండగా అప్సర లాంటి అమ్మాయి కన్పించినా మొఖం తిప్పడు. ఒంటరిగా వున్నప్పుడెలా ప్రవర్తిస్తాడో, ఎవుడైనా చాటుగా గమనించాలి.

అదిగో! ఆ! ఆ! ఆ స్కూటర్ మీద బ్రిడ్జిపై నుండి ఖచ్చితంగా శశే! లక్ష మందిలో వున్నా శశిని ఓ క్షణంలో పసికట్టగలను, అబ్బా! ఆ బస్సు అడ్డమొచ్చిందే. ఈ బస్సులు బారులు తీరి పాడుగుతున్న గ్రుడ్ల కోళ్ళ మాదిరి, అంతకు ముందంతా బస్సులో ఇంత చోటు దొరికితే మహా ప్రసాదమన్నట్లుండేది. ఈ మధ్య శశి మోటార్ బైక్ మీద అలవాటై, బస్సెక్కాలంటే విసుగ్గనిస్తువుంది. మనసు మహాదొడ్డది. ఎట్లా వీలుపడితే అట్లా ఆలోచింపజేస్తుంది.

ఆ బైక్‌లో శశి కాదే! అలాంటి పోలికలే వున్నాయి. ఇంతకూ శశి వస్తాడా, రాడా?

పంజాబీ డ్రెస్సులో పోనీటెయిల్ అమ్మాయి. అచ్చం మంజులలాగే వుంది. ఇంతకీ మంజుల ఏమైందో? దాని జాడలేక సంవత్సరం దాటింది. పెద్ద పెద్ద స్టేటస్ వుండే అబ్బాయిల కోసం వలలు వేసివేసి, పెద్దింటి కోడలై, పడవ కార్లలో తిరగాలని, ఎండమావుల వెంట తిరిగి తిరిగి వేసారి- చివరికెలాగో వాళ్ళ నాన్న ఓ అటెండర్ కాళ్ళా వేళ్ళావడి పెళ్ళి కుదిర్చితే, అప్పటికేమో బలవంతంగా తలవూపి, ముహూర్తం వేళకు ఏ అందుకోలేని ఆశలకో ఎగిరి అదృశ్యమైపోయింది. అవమానం భరించలేని తల్లిదండ్రులు యింత విషం మింగి కన్న పాపాన్ని కడిగేసుకున్నారు.

పాపం!

ఈ కాలంలో లక్షలు కట్నం లేనిది ఓ మోస్తరు పెళ్ళికొడుకు గూడా అందుబాటులోకి రాడు. అసలు కట్నాలు, కానుకల కోసమే, ఈ మగాళ్ళంతా డిగ్రీలు తెచ్చుకుంటున్నట్లుంది. మరి శశిలాంటి వాళ్ళు అక్కడక్కడా అరుదు.

'మేము కట్నం యిచ్చుకోలేం బాబూ! మీ వాళ్ళే మంటారో" అంటే శశి పగల బడి నవ్వాడు. "నేను తాళి కట్టేది, ఈ నిలువెత్తు బంగారపు బొమ్మకే. ఈ బంగారు శిల్పం మాయింట్లో వుంటే, మా ఆస్తిపాస్తులకు రెట్టింపు విలువొస్తుంది. సడీ చప్పుడు లేకుండా పడివున్న మాయింట్లోని బంగారు నగలు ఘుమఘుమలతో సువాసనలు వెదజల్లుతాయి. నీ అందానికి మా అమ్మనాన్నలు పరవశులై, మా దేవుని గుడిలో నిన్నే పెట్టి రోజా పూజలు చేస్తారు." అన్నాడు. శశి మాటల ప్రవాహానికి నా మెదడు ఆలోచించడం మానేస్తుంది. ఆవక అదంతా భ్రమలాగా అన్పించకమానదు.




అయినా కట్నమక్కర్లేదనేగదా ఆ సుబ్బలక్ష్మి అందానికి ముగ్ధుడై ఆ నల్లరంగు క్రిష్ణాన్ని పెళ్ళి చేసుకొంది. "పెళ్ళాయిం తర్వాత నా మీద మోజు తీరిందేమో, నా క్రిష్ణ యిపుడు డబ్బుకోసం నన్ను కాల్చుకు తింటున్నాడే" అని సుబ్బలక్ష్మి పేలవంగా నవ్వుతూ అంటే ఏమోననుకున్నాను. ఆ తర్వాత నెల రోజులకే స్టౌ పేలి సుబ్బలక్ష్మి హరీమంటే నిజమని నమ్మక తప్పతుందా?

ఆ క్రిష్ణ ఏదో మాయజేసి వుంటాడు. లేకపోతే అంత హుషారుగా వుంటే సుబ్బలక్ష్మి, మరీ అంత అమాయకంగా స్టౌకు బలి అవుతుందా! అదేం చిత్రమోగాని, కోడళ్ళు స్టౌ దగ్గర వున్నపుడే అవి పేలుతున్నాయి. స్టౌ పేలి ఏ అత్తగారైనా చచ్చారా? సుబ్బలక్ష్మి శవం మీద బడి అంతగా రోదించిన క్రిష్ణ మూడు నెలలు తిరక్కుండానే ఇంకో పెళ్ళి ఎలా చేసుకోగల్గేడు చెప్మా!

ప్చ్! అబ్బా! నిలబడలేక నీరసం వచ్చేస్తోందే! శశి వస్తాడా, రాడా? వాళ్ళమ్మ నాన్నా వూళ్లో వున్నారో లేదో! వాళ్ళ నాన్న తీరిక లేకుండా కాంట్రాక్ట్ పనుల మీద తిరుగుతుంటాడట.

అవుడే వీధిలైట్లు కూడా వెలిగాయి. ఇంకా రాడే! ప్లీజ్ శశీ! తొందరగా రాకూడదా! మీ అమ్మ నాన్న ఎలాంటి వారో నీవు చెప్పినవన్నీ నిజాలో కావో తేల్చుకుంటాను.

ఏమో, ఎలాంటివారో వూహించడం కష్టం. ముందు కొడుకు బలవంతం మీదనో, అమ్మాయి అందచందం చూసో 'సరే' నంటారు. తీరా పెళ్ళయింతర్వాత, అత్త మామలకు కోడలితో అన్ని అవగుణాలే కనబడతాయి.

"మా అబ్బాయిని వల్లో వేసుకుని ఆడించావే! పెళ్ళికిముందు నంగనాచిలా నాటకమాడావే. నువ్వు ప్రేమించింది మా అబ్బాయిని కాదు, లక్షలాది మా ఆస్తినే!" ఏదైనా అశుభం జరిగితే నువ్వు మా యింటికి వచ్చిన వేళావిశేషమే! అంటూ దెప్పిపొడిచి, కాకుల్లా కోడిని పొడిచిపొడిచి చంపుతారు.

జీవితం వూహాకందని గొప్ప పజిల్. నిత్యం ఆడుతూ వుండాల్సిన పెద్ద ఆట.

ఏవడీడు? ఇటే చక్కగా నాకేసి గుచ్చిగుచ్చి చూస్తూ, కీచైన్ స్టయల్‌గా తిప్పుతూ నేను తన మేనమామ కూతురైనట్లు భుజం మీద చేయి వేస్తాడేమో. చూద్దాం ఇటువంటప్పుడే ఆడదానికి గుండె నిబ్బరం అవసరం.

'ఓహో! ఆ సుందరుడు ఈ పిల్లికళ్ళ బక్కపిల్లి కోసమా బతికావుపో! ఇంకాస్త అయివుంటే చెప్పతీద్దును. ఈ చిన్న విషయానికే ఇంతగా భయమేసిందే, మున్ముందు జీవితంలో ఇంకెన్ని వుపద్రవాల నెదుర్కోవాలో.

అరే వాడెక్కడికో రమ్మని బలవంతం చేస్తున్నాడు. ఆ పిల్ల సుతారంగానే తిరస్కరిస్తూ వుంది. పోవద్దు. పోవద్దు. వాడి మాయమాటలలు నమ్మి కాలు జారావా? జీవితమంతా తియ్యలేవు.

మోసగించే వాళ్లెప్పుడూ, ఎక్కడైనా వుండనే వుంటారు. మోసపోయే వాళ్ళున్నంతవరకు. సుశీ అంటూ వుంటుంది. "తప్పు మోసగించే వాళ్ళది గాదే. మోసపోయే వాళ్లదే!" నిజమేనేమో! మన జాగ్రత్తలో మనముంటే ఎవడైనా ఎట్లా మోసం చేస్తాడు?

శశి ఆనాడు నన్ను వంచించబోయాడా? నో ఆతడలాంటివాడు కాదు. ఏదో యవ్వనోద్రేకానికి లోనై అలా ప్రవర్తించి... క్షమాపణ కూడా చెప్పకున్నాడు గదా!

తల్చుకుంటే ఆనాటి అనుభవం గమ్మత్తుగా, తీయగా హాయిగా వుంటుంది. అందమైన అనుభవాలను అప్పడప్పుడూ నెమరు వేసుకుంటుంటే జీవితం చాలా ఆనందంగా వుంటుంది.

ఆ రోజు పార్కులో విద్యుద్దీపాల క్రీనీడల్లో అక్కడక్కడా కొన్ని జంటలు హాయిహాయిగా తీయతీయగా కబుర్లు, కులాసాల విలాసాలు. అంతకుముందు చాలా హుందాగా, చిలిపిమాటలు తప్ప స్పర్శ కూడా ఆశించని శశి చేయిపట్టుకుని మృదువుగా నొక్కసాగాడు. వళ్ళంతా ఏదో తీయని పొంగు, మేనువులక

రింత, మనను గిలిగింతలు పోసా గింది. ఆ మత్తులో కాసేపునన్నునేను మరిచిపోయాను. ఎక్కడో అంత రాంతరాల్లో ఏదో అయిపోతున్నానని భయం. నాకు నేనుగా చేరానో లేక శశి నన్ను లాక్కున్నాడో తెలియదు. శశి గాఢ పరిష్వంగంలో ఉక్కిరిబి క్కిరై పోసాగాను. నా తనువంతా శశి ముద్దులతో తడిసిపోయింది. ఆ అనుభవం నుంచి బయటప డలేని దుర్బలత ఆవహించింది. ఒక్క క్షణం మేలుకొని నన్నునేను హెచ్చరించుకున్నాను.

శశిలో తనివి తీరని ఆర్తి. ఎక్క డెక్కడికో ఇంకా యింకా నన్ను ఆక్రమించుకోవాలని, దేనికోసమైతే ఆడదాన్ని జూసి మగవాడు వెంపర్లా డతాడో, దానికోసం శశి తహతహ. అదే జరిగితే నేను నేనుగా మిగలను. నేను పూర్తి స్వాధీనంలోకి వచ్చి, శశిని ఒక్కతోపు తోశాను. ఎగిరి అవతల పడ్డాడు. ఆకలితో ఆర గించబోతున్న మృష్టాన్నాన్ని ఎవరో లాగేశారన్నంత ఆక్రోశం శశిలో గమ నించాను. తిరిగి నా వద్దకు రాబో యాడు.

"ఆగు శశీ ప్రేమంటే ఇదేనా?" కఠినంగా అన్నాను.

"తప్పేముంది? ఎటూ పెళ్లి చేసుకోబోతున్నాంగదా! నామీద ఆమాత్రం నమ్మకంలేదా" ఎట్లా గైనా నన్ను అనుభవించాలని శశి ఆరాటం.

"అదే తప్పు. పెళ్లికిముందు ఆ ఆలోచన తప్పు. అది ఒప్పయ్యే టట్లయితే అనక పెళ్లి అవసరమే రాదు. పెళ్లికి ముందు అనుభవాన్ని పొందడమే ప్రేమ అయితే, నాకు నీ ప్రేమ అవసరం లేదు" శశిలో తప్పు చేశానన్న ఫీలింగ్.

"అయామ్ సారీ హిమ! ఏదో అను కోకుండా నీ అందం నన్ను మృగాన్ని చేసింది. రియల్లీ సారీ! కమాన్ గెట్ అప్ నన్ను పట్టుకుని పైకి లేవ దీశాడు. ఇంక ఆగలేను. మా అమ్మ నాన్నలతో ఈరోజే మాట్లాడి, వచ్చే ఆదివారం నిన్ను మా యింటికి తీసుకువెళ్లి, పెళ్లి విషయం సెటిల్ చేసి, నిన్ను స్వంతం చేసుకుంటాను. సరేనా! ఒ.కే".

నాకు చాలా ఆనంద మేసింది. శశి మోసం చెయ్యబోయాడేమో అన్న అనుమానం పటాపంచలై పోయింది. పెళ్లిమాటకంటే నన్ను నేను ప్రమాదం నుంచి రక్షించుకు న్నానన్న ఆలోచన సంతృప్తి నిచ్చింది.

శశి మోసగాడు కాదని సమాధా నపడ్డాను. యవ్వనో ద్రేకానికి లోనై అలా ప్రవర్తించి వుండవచ్చని వూహిం చాను. రెండు రోజుల తర్వాత కలిసి ఆ రోజు జరిగిందానికి తిరిగి బాధ పడ్డాడు.

"నిజం చెప్పనా హిమ! నా దృష్టిలో నీవిప్పుడు ఎంతో గొప్పదానిలా అవుపి స్తున్నావు. మగవాడు తప్పు చెయ్య బోయినా, వారించి హెచ్చరించి సక్ర మమైన మార్గంలో పెట్టగల దిట్టవు నువ్వు. శభాష్. ఆడదానికా ఆత్మని గ్రహణ చాలా అవసరం. నేను గొప్ప అదృష్టవంతుడిని" అని నా చేతిని ముద్దాడాడు. ఆరోజే ఈ రోజును ఫిక్స్ చేసి వెళ్లాడు.

ఆ! ఆలోచనల్లో పడి గమనించ నేలేదు. అప్పుడే ఏడు గంటలైంది. శశి ఏమైనట్లు? ఇంటికి ఫోన్‌చేస్తే! ఇక్కడెక్కడా ఫోన్ వున్నట్లు... ఆ! దూరంగా వుందే. నేనటుపోయి, శశి ఇటువచ్చి నేను లేనసుకుని వెళితే... ఒకవేళ ఫోన్‌చేస్తే, ఇంట్లో వాళ్ళమ్మా నాన్న ఫోనెత్తి 'ఇదేదో బజారుముండ, అంత తొందరపడుతుందనుకుంటే', చూద్దాం! ఇంకొంచెం సేపు వెయిట్ చేసి ఆపైన ఆలోచిస్తాం.

ఏదో ఊరేగింపు. ముందువైపు ట్యూబ్‌లైట్ల వరస, బ్యాండ్‌మేళం. ఈ మధ్య ప్రతిదానికీ పబ్లిసిటీ ఎక్కు వైంది. రౌడీలు జైలునుంచి విడుద లైనా ఊరేగింపు చేసుకుంటున్నారు. ఇదేదో పెళ్లి ఊరేగింపులా వుంది. వీధివీధంతా బాణసంచాకాలుస్తూ తమ ఘనతను చూడండహో అని ఈ విధంగా చాటుకుంటున్నారు. అంతేసి డబ్బు ఈ మాదిరి కాల్చి తగ లెయ్యకపోతే పేదలకింత అన్నదానం చెయ్యొచ్చుకదా! అట్లా మనసొప్పదీ షావుకార్లకు. అమ్మాయితోపాటు లక్షలాది కట్నంగా పొందివుంటారు. ఈ విధంగానైనా అజీర్తి తగ్గుతుం దేమో!

అబ్బాయి ముఖం తెల్లగా వీడియో ముందు మెరిసిపోతున్నాడే. వూదం డమధ్య ఆడవారి తళుకు బెళుకుల వొంపుల మధ్య అబ్బాయి ముఖం స్పష్టంగా కానరాలేదే! అమ్మాయి చందనపు ముద్దలా వుంది. ఒంటి మీద నగలు ఎట్లా లేదన్నా పందతు లాలుండవా? ఈ నగలు అమ్మాయిల సహజ సౌందర్యాన్ని మింగిస్తేస్తాయి. ఎందుకో ఆడవాళ్ళకే నగలమీద అంతమోజు!

రేపునాకు శశికి పెళ్ళైతే ఈ విధంగా ఊరేగింపు [illegible] ధనవంతులు గదా! వాళ్ళ ముచ్చట్లు ఎలా తీర్చుకుంటారో.

ఒట్టి గులాబీలతోనే కారును తీర్చి దిద్దినట్లుందే. అతడేదో చిలిపిగా అన్నట్లుంది. అమ్మాయి సిగ్గుల మొగ్గలా తుళ్లిపడుతుంది.

ఓ పెళ్ళికొడకా. నీ ముఖమిట్లా తిప్పవయ్యా! నీ భార్య దిక్కే అలా గుచ్చిగుచ్చి చూడక. ఎలాగూ ఈ రాత్రినుంచి కాల్చుకుతినబోతున్నావు గదా! అదే ఇట్లా ముఖం తిప్పవే. ఊరేగింపు దాటిపోతూవుంటే, అబ్బా యిని కనులారా తిలకించే మహా ద్భాగ్యం నాకులేదేమో! కనీసం పెళ్లి కొడుకు పేరేమిటో, ఎక్కడుందా బోర్డ్. ప్రియా! ప్రియా వెడ్స్... [illegible] సరిగా కానరాదే.

ఆ! ఆ! ప్రియావెడ్స్.... ఎస్.కాంత్. అంటే అతని పేరు శ్రీకాంతా. శశి కాంత్ ఎందుక్కాకూడదు? ఆ!

ఓయమ్మో కాళ్ళకింద భూమి కది లిపోతుందే. ఇది నిజమేనా! కాదు అబద్ధం. కల కాదుగదా! అబ్బా చెమటలు పట్టేస్తున్నాయి. బాబ్బాబు కొంచెం పక్కకు రండయ్యా! ఓ ముసలోడు అడ్డు తొలిగి నా ఆశా సౌధం కూలిపోయింది. కలలన్నీ కాలిపోయాయి. అయ్యో మోసం, ఎంత దగా. అబ్బా! కాలి చెప్పు తెగిపో యిందే. అయ్యో స్కూటర్, ఎంత పరుగు పెట్టాలనుకున్నా, అడుగు సాగడం లేదే.

ఎందుకు? ఎందుకు నేనిలా పరు గుపెడుతున్నాను? అతను శ్రీకాంతో, శశికాంతో తెలుసుకుని లాభమేమి? నన్ను ప్రేమించిన వాడు, నేనుతే నిదే జీవితం వ్యర్థమన్నవాడు. అవునా కాదా? అయితే ఏం చేస్తావు? కాక పోతే ఏమంటావు?

అవును! నేను నేనుగా పవిత్రంగా వున్నప్పుడు, ఎవడైతేనేం. జానేదో!

★




